కుటుంబ కలహాలతో దంపతుల ఆత్మహత్య

జీడిమెట్ల/జగద్గిరిగుట్ట, జూన్8: కుటుంబకలహాలతో దంపతులు ఆత్మహత్య చేసుకున్నారు. జగద్గిరిగుట్ట, జీడిమెట్ల పోలీసుల కథనం ప్రకారం.. గాజులరామారం డివిజన్ మల్లారెడ్డినగర్‌లో రేశ్వంత్(26), సాయిశ్రియ(23) దంపతులు నివాసముంటారు. మూడేండ్ల కిందట వీరు ప్రేమ వివాహం చేసుకున్నారు. రేశ్వంత్ బిగ్‌బాస్కెట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. కొంతకాలంగా దంపతుల నడుమ విభేదాలు చోటుచేసుకున్నాయి. ఈ నేపథ్యంలో శనివారం జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధి హెచ్ఎంటీ స్థలంలో రేశ్వంత్ చెట్టుకు ఉరి వేసుసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. భర్త ఆత్మహత్య చేసుకుని చనిపోయాడని తెలుసుకున్న సాయిశ్రియ మనస్తాపంతో మల్లారెడ్డినగర్‌లోని ఇంట్లో శనివారం సాయంత్రం ఫ్యానుకు చున్నీతో ఉరివేసుకుంది. సమాచారం అందుకున్న జగద్గిరిగుట్ట పోలీసులు మృతదేహాన్ని తరలించి కేసు నమోదు చేసుకున్నారు.

ఐఐఐఎస్ఎల్ఏలో అంతర్గత విభేదాలు

ఖైరతాబాద్, జూన్ 8 : లక్డీకాపూల్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్సూరెన్స్ సర్వేయర్స్ అండ్ లాస్ అస్సెసర్స్ (ఐఐఐఎస్ఎల్ఏ) కార్యాలయంలో అంతర్గత విభాదాలు నెలకొన్నాయి. ఫలితంగా ఉద్యోగులు పరస్పరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. సైఫాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...లక్డీకాపూల్‌లోని ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్‌డీఏ) ఆధ్వర్యంలో నడుస్తున్న ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్సూరెన్స్ సర్వేయర్స్ అండ్ లాస్ అస్సెసర్స్‌లో అంతర్గత విభేదాల కారణంగా డైరెక్టర్ల బోర్డులో చీలిక ఏర్పడింది. ఇటీవల ఇరువర్గాల ఉద్యోగుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఐఐఐఎస్ఎల్ఏ కార్యాలయాన్ని మూసివేయడంతో వారి మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. డైరెక్టర్ లలిత్ గుప్త నేతృత్వంలోని వర్గం కార్యాలయంలో అధికార పత్రాలను యాక్సెస్ చేయడానికి యత్నించిన క్రమంలో ప్రత్యర్థి వర్గం దానిని అడ్డుకుంది. దీంతో డైరెక్టర్లు, అడ్మిన్ ఆఫీసర్లను ప్రలోభాలకు గురి చేసి కార్యాలయానికి తాళం వేశారంటూ లలిత్ గుప్త ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హైదరాబాద్ సైక్లింగ్ రెవల్యూషన్ ఆధ్వర్యంలో శనివారం దుర్గం చెరువు వద్ద స్వచ్ఛత కార్యక్రమాన్ని చేపట్టారు. ఉద్యోగులందరూ కలిసి ప్రతి శని, ఆదివారాల్లో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. అందులో భాగంగా దుర్గం చెరువు వద్ద ఉన్న చెత్త, ప్లాస్టిక్ బాటిళ్లు, కవర్లు తొలిగించి పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ సైక్లింగ్ రెవల్యూషన్ సభ్యుడు రవి మాట్లాడుతూ.. ప్లాస్టిక్‌తో పర్యావరణం నాశనమవుతుందన్నారు. అందుకే ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించేలా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్‌ను పురపాలక శాఖ నిషేధించిందన్నారు. 'చాలా మంది నగరంలో ఏ వస్తువు కొనుగోలు చేసినా.. వాటిని ప్లాస్టిక్ కవర్లలో తీసుకెళ్లేందుకు మొగ్గు చూపుతున్నారు. ఆహార పదార్థాలను సైతం వాటిలోనే పార్సిళ్లు తీసుకుని తింటున్నారు. ఇది ప్రమాదమని తెలిసినా.. ఏం కాదులే అనే నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారు' అని అన్నారు. ఈ కార్యక్రమంలో సాంత్వన్, శ్రీధర్, రమ్య తదితరులు పాల్గొన్నారు. - సిటీబ్యూరో, జూన్ 8 (నమస్తే తెలంగాణ)

ముఠాను అదుపులోకి తీసుకున్న పోలీసులు

జల్సాలకు అలవాటుపడి దొంగతనాలు

రెండు ముఠాలు అరెస్టు

22 ఫోన్లు, నాలుగు బైక్‌లు స్వాధీనం

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 8: జల్సాలకు అలవాటుపడి, సులువుగా సొమ్ము సంపాదించేందుకు సెల్‌ఫోన్ స్నాచింగ్, బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న రెండు ముఠాలకు చెందిన ఏడుగిరిని పోలీసులు అరెస్టు చేశారు. ఓయూ పోలీస్ స్టేషన్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈస్ట్‌జోన్ డీసీపీ రావుల గిరిధర్, ఏసీపీ గ్యార జగన్ వివరాలను వెల్లడించారు. ఛత్రినాక గౌలిపురకు చెందిన కంసాల అరుణ్‌కుమార్ అలియాస్ నాని పాత నేరస్తుడు. సెల్‌ఫోన్ స్నాచింగ్, బైక్ దొంగతనాలకు పాల్పడి పలుమార్లు జైలుకు వెళ్లాడు. ఇతడిపై మొఘల్‌పుర, ఫలక్‌నుమా, అబిడ్స్, సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్లలో ఆరు కేసులు ఉన్నాయి. సరూర్‌నగర్‌లో నివాసముంటున్న నాని అదే ప్రాంతానికి చెందిన తుస్కుద్ స్నేహ అలియాస్ నిక్కు ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. సులువుగా డబ్బు సంపాదించేందుకు తన భార్యతో పాటు చాదర్‌ఘాట్‌కు చెందిన పనగంటి రఘుబాబు, మరో మైనర్‌తో కలిసి ఒక ముఠాగా ఏర్పడ్డారు. మల్కాజిగిరి వసంతపురి కాలనీకి చెందిన డెకరేషన్ పనులు చేసే బూస శాంసన్ అలియాస్ టింకు, అదే ప్రాంతానికి చెందిన ప్రైవేట్ ఉద్యోగి కొణిపాక ప్రశాంత్ అలియాస్ చింటు, లాలాగూడ శాంతినగర్‌కు చెందిన మల్తుంకార్ మధు మరో ముఠాగా ఏర్పడి సెల్‌ఫోన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్నారు. ఈ రెండు ముఠాలు ఫుట్‌పాత్‌లపై నిద్రిస్తున్నవారు, ఒంటరిగా వెళ్తున్న వారిని లక్ష్యంగా చేసుకుని సెల్‌ఫోన్లు దొంగలించి ఉడాయించేవారు. ఆ ఫోన్‌లను మహమ్మద్ ఉరఫ్ , ఇలియాస్ అఫ్రోజ్, షేక్ అలీ, రాజులకు అతి తక్కువ ధరకు విక్రయించి వచ్చిన సొమ్మును అందరూ సమానంగా పంచుకుని, జల్సాలు చేసేవారు. ఈ క్రమంలో పోలీసులు డెకాయిట్ ఆపరేషన్ చేసి, రెండు ముఠాలను పట్టుకుని, రిమాండ్‌కు తరలించారు. మొత్తం 22 సెల్ ఫోన్లు, నాలుగు బైక్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఎంఎంటీఎస్ రైల్లో గుండెపోటుతో వ్యక్తి మృతి

కాచిగూడ, జూన్ 8: గుండెపోటుతో ఎంఎంటీఎస్ రైల్‌లో వ్యక్తి మృతి చెందాడు. కాచిగూడ హెడ్ కానిస్టేబుల్ సమ్మయ్య తెలిపిన వివరాల ప్రకారం.. వారాసిగూడ ప్రాంతానికి చెందిన బ్రహ్మానందం కుమారుడు ఇనుకూడు రామకృష్ణ(53) ఫలక్‌నామ–లింగంపల్లి రైల్లో ప్రయాణిస్తూ కాచిగూడ రైల్వేస్టేషన్‌లో గుండెపోటుతో శుక్రవారం రాత్రి మృతి చెందాడు.రైల్వే కాచిగూడ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బెడ్‌పై చిందరవందరగా పడి ఉన్న వస్తువులు

పట్టపగలే ఇంట్లో చోరీ

రూ.5 లక్షలు, 10తులాల ఆభరణాలు చోరీ

దుండిగల్,జూన్ 8 : పట్టపగలే ఇంట్లో చొరబడిన దుండగులు బీరువాలోని రూ.5లక్షల నగదుతో పాటు 10 తులాల బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లిన సంఘటన బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట జర్నలిస్ట్ కాలనీలో షేక్ అబ్దుల్ గఫార్ అనే వ్యక్తి కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నాడు. ఇటీవల తన కూతురు కోసం బాచుపల్లి రాజీవ్‌గాంధీ నగర్‌లో ఇంటిని కొనుగోలు చేశారు. అందుకు సంబంధించిన డబ్బులు మొత్తం రూ.5 లక్షలను తన ఇంట్లోని బీరువాలో దాచారు. అబ్దుల్ గఫార్ శుక్రవారం ఇంటికి తాళం వేసి తాను పనిచేసే టైలరింగ్ షాపునకు వెళ్లాడు. రాత్రి పనులు ముగించుకుని 9 గంటల ప్రాంతంలో ఇంటికి చేరుకొని తలుపు తెరువగా బెడ్‌రూంలోని మంచంపై బీరువాలోని వస్తువులన్ని చిందర వందరగా పడి ఉన్నాయి. బీరువాలోని రూ. 5లక్షల నగదుతో పాటు పది తులాల బంగారు ఆభరణాలను చోరీ అయినట్లు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కాగా సంఘటన స్థలాన్ని బాచుపల్లి సీఐ ఉపేందర్ సందర్శించారు. .అయితే ఇదంతా ఎవరైనా తెలిసిన వారి పని అయి ఉండొచ్చు అని పోలీసులు భావిస్తున్నారు.

వ్యక్తిపై హత్యా యత్నం

అబిడ్స్, జూన్ 8: తన కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం ఇస్తున్నాడనే అనుమానంతో ఓ వ్యక్తిపై రౌడీషీటర్ హత్యా యత్నానికి పాల్పడిన సంఘటన మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రహీంపురాలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ మహేశ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. అప్పర్ ధూల్‌పేట్‌కు చెందిన రౌడీషీటర్ మన్మోహన్‌సింగ్ గంజాయి స్మగర్. కాగా ఇటీవల మన్మోహన్‌సింగ్ నివాసంపై పోలీసులు దాడి చేసి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. శివలాల్‌నగర్ ప్రాంతానికి చెందిన సురేందర్‌సింగ్ అలియాస్ సూరు పోలీసులకు సమాచారం ఇచ్చి ఉంటాడని అనుమానంతో అతడిపై మన్మోహన్ సింగ్ కక్ష పెంచుకున్నాడు. శుక్రవారం అర్ధరాత్రి సురేందర్ సింగ్‌పై గొడ్డలితో దాడి చేసి హత్యా యత్నానికి పాల్పడ్డాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రౌడీషీటర్ దారుణ హత్య

బడంగ్‌పేట, జూన్8: పాత కక్షలతో రౌడీషీటర్‌ను దారుణంగా హత్య చేశారు. సీఐ కాశీవిశ్వనాథ్ కథనం ప్రకారం.. నందన వనంకు చెందిన సల్మాన్ (25) శనివారం ఉదయం 11గంటల ప్రాంతంలో కర్మన్‌ఘట్ టీకేఆర్ కమాన్ సమీపంలోని అయప్ప గుడి పక్కన ఉన్న నిర్మానుష్య ప్రదేశంలో కత్తి పోట్లకు గురయ్యాడు. స్థానికుల సమాచారం మేరకు అతడి సోదరుడు అర్పాజ్ హాస్పిటల్‌కు తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. సల్మాన్ పై 16 కేసులు ఉన్నాయని, గతంలో పీడీయాక్ట్ పై జైలుకు పోయాడని, బెదిరించడం, హత్యలు చేయడం, దోపిడీలు చేయడం నేర చరిత్ర ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కాగా ఏడాది క్రితం సల్మాన్ చెల్లెలు షబా పాతిమాను ఆమె భర్త దాసరి సురేందర్ హత్య చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. అప్పటి నుంచి సల్మాన్ సురేందర్ మధ్య మనస్పర్థలు పెరిగాయి. కక్ష పెట్టుకొని పథకం ప్రకారం సురేందర్ అతడి స్నేహితులు హత్య చేసి ఉంటారని ప్రాథమిక సమాచారం ఉందని సీఐ కాశీ విశ్వనాథ్ తెలిపారు. సురేందర్ పై కూడా పలు కేసులు ఉన్నాయని, పీడీయాక్ట్ కేసు ఉందని తెలిపారు. సల్మాన్ తల్లి షభానా బేగం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

సల్మాన్(ఫైల్)

శిథిలావస్థ క్వార్టర్స్‌కు పనులు చేస్తుండగా కార్మికుడు మృతి

ఖైరతాబాద్, జూన్ 8 : శిథిలావస్థకు చేరుకున్న క్వార్టర్స్‌కు ఓ యజమాని అక్రమ నిర్మాణాలకు పాల్పడ్డాడు. ఫలితంగా నిర్మాణ పనులు చేస్తుండగా భవన నిర్మాణ కార్మికుడు ప్రమాదవశాత్తు కింద పడి మృతి చెందాడు. ఈ ఘటన ఖైరతాబాద్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..ఖైరతాబాద్‌లోని ఇందిరానగర్‌కాలనీలో ఆరు దశాబ్దాల క్రితం అప్పటి ప్రభుత్వం క్వార్టర్స్ నిర్మించి లబ్ధిదారులకు ఇచ్చింది. ఐదు సంవత్సరాల క్రితం పలు క్వార్టర్స్‌ను కూలగొట్టి డబుల్ బెడ్రూం గృహాలు నిర్మించారు. అయితే కొన్ని క్వార్టర్స్ అలాగే శిథిలావస్థలో ఉండగా అందులోనే యజమానులు కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నారు. ఇదిలా ఉండగా అదే క్వార్టర్స్‌లో నివాసం ఉండే కేశవరావు శిథిలావస్థకు చేరిన రెండు అంతస్తుల భవనంలో మరో ఫ్లోర్ నిర్మిస్తున్నాడు. శనివారం నిర్మాణ పనులు జరుగుతుండగా చింతలబస్తీకి చెందిన మేస్త్రీ అయ్యప్ప (50) ప్రమాదవశాత్తు కింద పడి మృతిచెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శిథిలభవనాలపై జీహెచ్ఎంసీ నిర్లక్ష్యం..

ఇందిరానగర్‌కాలనీలో దివంగత ప్రధాని ఇందిరాగాంధీ హయాంలో క్వార్టర్స్ కట్టించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇక్కడ క్వార్టర్స్ తొలగించి డబుల్ బెడ్రూం గృహాలు నిర్మించింది. అయితే కొన్ని జీ+2లో నిర్మాణమై ఉన్న క్వార్టర్స్‌ను కొందరు యజమానులు శిథిలావస్థలో ఉండగానే కుటుంబాలతో కలిసి నివాసం ఉంటున్నారు. ఇప్పటికే భారీ వర్షాలకు పెచ్చులూడి పోతుండగా ఓ యజమాని నిబంధనలకు విరుద్ధంగా రెండో అంతస్తుపై మరో ఫ్లోర్ నిర్మిస్తుండగా వ్యక్తి మృతిచెందాడు. కాగా శిథిలభవనాలపై జీహెచ్ఎంసీ నిర్లక్ష్యం వహిస్తుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అల్లంతోట బావిలో వికలాంగుడి దారుణ హత్య

బేగంపేట్ జూన్ 8: బేగంపేట్‌లో అల్లం తోట బావిలో ఓ వికలాంగుడిని తలపై మోది దారుణంగా హత్య చేశారు. ఈ ఘటనతో అల్లంతోట బావిలో కలకలం రేగింది. బేగంపేట్ పోలీసుల కథనం ప్రకారం.. అల్లం తోట బావిలో అయ్యప్ప (40), భార్య గాయత్రితో కలసి జీవిస్తున్నాడు. కాగా అయ్యప్ప సికింద్రాబాద్ పార్కులైన్‌లో ప్రింటర్ షాపులో పని చేస్తున్నాడు. పుట్టుకతో వికలాంగుడు. అతడి స్వరాష్ట్రం తమిళనాడు. నలభై ఐదేండ్లగా అయ్యప్ప కుటుంబం బేగంపేట్‌లోని అల్లంతోటబావి ప్రాంతంలో నివసిస్తున్నారు. అయ్యప్ప ప్రతి రోజు ఉదయం 9.30 గంటలకు పనికి వెళ్లి రాత్రి 10 వరకు ఇంటికి వస్తుంటాడు. శుక్రవారం ఉదయం కూడా పనికి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. రాత్రి 8 గంటల ప్రాంతంలో అల్లం తోటబావిలోని ఆర్‌కే టవర్స్ వెనుకవైపు ముళ్ల పొదల్లో అయ్యప్ప తలపై తీవ్ర గాయాలతో పడి ఉన్నాడు.

స్థానికులు అయ్యప్ప భార్యకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న భార్య గాయత్రి స్థానికుల సహాయంలో 108కి ఫోన్ చేసి అయ్యప్పను చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే అయ్యప్ప మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. గాయత్రి ఫిర్యాదు మేరకు బేగంపేట్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. దారుణానికి పాల్పడిన ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్టు తెలిసింది. హత్యకు గల కారణాలు పోలీసులు వెల్లడించలేదు.

పోలీసుల అదుపులో నిందితుడు మోసిన్

మంత్రం వేస్తానని.. వివాహితపై లైంగికదాడి

మేడ్చల్, జూన్ 8 : మంత్రం వేసి ఆరోగ్యం బాగు చేస్తానని నమ్మించి తోటి ఉద్యోగి భార్యపై లైంగికదాడికి ఒడిగట్టాడు ఓ ప్రబుద్ధుడు. ఆ అవమానాన్ని తట్టుకోలేక సదరు మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. పోలీసుల కథనం ప్రకారం...ఒడిశాకు చెందిన భార్యాభర్తలు బతుకుదెరువు కోసం మేడ్చల్‌కు వచ్చారు. మేడ్చల్ మండల పరిధిలోని రావల్‌కోల్‌లో ఉన్న సింగానియా చాక్లెట్ కంపెనీలో పని చేస్తూ మేడ్చల్ పట్టణ పరిధిలోని కిష్టాపూర్‌లో నివాసం ఉంటున్నారు. సదరు వ్యక్తి భార్య అనారోగ్యం పాలు కావడంతో తాను పని చేసే కంపెనీలో పని చేస్తున్న ఒడిశాకు చెందిన షేక్ మోసిన్‌కు చెప్పాడు. ఇందుకు అతడు తనకు మంత్రాలు వస్తాయని నయం చేస్తానని చెప్పాడు. శుక్రవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో షేక్ మోసిన్ కిష్టాపూర్‌లోని అతడి ఇంటికి రాగా తనకు రాత్రి షిఫ్టు ఉండటంతో తమ్ముడిని ఇంటి వద్దకు పిలిచి, కంపెనీలో విధుల నిర్వహణకు వెళ్లిపోయాడు. మోసిన్ బాధితుడి తమ్ముడికి ఇంటి బయటనే ఉండాలని మంత్రం వేసేటప్పుడు అరుపులు విన్పిస్తాయని పట్టించుకోవద్దని మాయ మాటలతో నమ్మబలికాడు. మోసిన్ గది లోపలికి వెళ్లి, తన సహ ఉద్యోగి భార్యపై లైంగిక దాడికి పాల్పడి పారిపోయాడు. ఈ అవమానం భరించలేక బాధితురాలు సింధూరం తిలకాన్ని నీళ్లలో కలుపుకొని తాగింది. దీంతో అస్వస్థతకు గురై కింద పడిపోయింది. ఆమెను ఆస్పత్రిలో చేర్చి, చికిత్స అందించడంతో కోలుకుంది. శనివారం ఉదయం 7 గంటలకు జరిగిన విషయాన్ని కుటుంబ సభ్యులకు చెప్పడంతో వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన సీఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎస్సైలు, సిబ్బంది తగిన ఆధారాలు సేకరించి, నిందితుడిని పట్టుకుని, రిమాండ్‌కు తరలించారు.

నిరసన వ్యక్తం చేస్తున్న టైంస్కేల్ ఉద్యోగులు

రెగ్యులరైజ్ చేయాలి

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 8: ఓయూ టైంస్కేల్, కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఆల్ యూనివర్సిటీ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణ డిమాండ్ చేశారు. ఓయూ టైం స్కేల్ ఉద్యోగులతో ఆర్ట్స్ కళాశాల ఆవరణలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ వర్సిటీ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడంలో ప్రభుత్వం జాప్యం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వం చొరవ తీసుకుని టైంస్కేల్, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. జీవో నంబర్ 16ను అడ్డంపెట్టి రెగ్యులరైజ్ చేయడంలో జాప్యం చేయడాన్ని ఖండించారు. రిటైర్ అవుతున్న వారికి పీఎఫ్ బెనిఫిట్‌ను తొలగించడం దారుణమన్నారు. ప్రతి యేటా రూ.1500 ఇంక్రిమెంట్‌ను నిలిపివేయడం అన్యాయమన్నారు. యూనియన్ సహాయ కార్యదర్శి మహేందర్ మాట్లాడుతూ.. వర్సిటీల్లోని ఉద్యోగులందరూ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టైంస్కేల్ ఉద్యోగుల సంఘం నాయకులు నారాయణ, విఠల్, వెంకటయ్య, కరీం తదితరులు పాల్గొన్నారు.

రూ.3 లక్షలతో ఉడాయించిన వ్యాలెట్ డ్రైవర్

బంజారాహిల్స్, జూన్ 8 : పార్కింగ్ కోసం వ్యాలెట్ డ్రైవర్‌కు కారు అప్పగించగా అందులోని నగదు కొట్టేశాడు. ఈ ఘటన జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..రంగస్వామి రెడ్డి అనే ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ తన స్నేహితుడితో కలిసి జూబ్లీహిల్స్ రోడ్ నం.44లోని వ్యామి స్రేనా కేఫ్ అండ్ రెస్టారెంట్‌కు వెళ్లాడు. తన కారు పార్కింగ్ కోసం కేఫ్‌కు చెందిన వ్యాలెట్ డ్రైవర్‌కు తాళాలు అందించాడు. కొద్ది సేపటికి కేఫ్ నుంచి బయటకు వచ్చి పార్కింగ్ చేసి ఉన్న తన కారు వద్దకు వెళ్లి చూడగా తాళం కారుకే తగిలించి ఉంది. లోనికి ప్రవేశించి చూడగా బ్యాగులో పెట్టిన రూ.3లక్షలు కనిపించకుండా పోయాయి. డ్రైవర్ కోసం ఆరా తీయగా అతడు కనిపించలేదు. దీంతో డ్రైవర్ రమేశ్ తన డబ్బులు కాజేశాడని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. డ్రైవర్ రమేశ్‌ను గ్రీన్ పాచర్ సర్వీసెస్ సంస్థ నియమించినట్లు తెలిసింది. వ్యాలెట్ డ్రైవర్‌ను నియమించే క్రమంలో వారి పూర్తి వివరాలు తెలుసుకొని వారిపై నిఘా పెట్టాలని వాహన యజమానులు కోరుతున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఓం శివదుర్గా జ్యోతిష్యం
★వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085.
NT-327846

ASTROLOGY
★Universal College of Astrology, Hyderabad (Estd. 1986), Founder President Jyotisha Guruji Late Sri P.V.K. Punneswara Rao - 43rd Batch of Astrology Classes for Beginners 'Jyothisha Praveena' (KP) and Advanced Course, (3rd year) 'Jyothisha Siromani'. Sunday Classes commence from 16th June, 2024 at Chikkadpally. Contact: 8500118609/ 9908005588 / 9246506453.
NT-97551

★మావద్ద నవరత్నాలు, పచ్చ, నీలం, పగడం, పుష్యరాగం, ముత్యం, కెంపు మొ॥ జాతిరత్నాలు లభించును. సంప్ర: SLNJ, షాపు నెంబర్: 3-4-444/1, జనరల్ బజార్, Venu Anumala. Ph: 9032701999.
NT-334210

WATER PROOFING
★Srinivas Water Proofing Service: Specialist in Walls, Slab Crack Filling, Water Tank Leakage, Old & New Bathrooms, Cellar Pressure Grouting. Warranty for 5 yrs. We also do Plumbing & Painting Works. Ph: 9912802431.
NT-333876

PEST CONTROL
★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736.
NT-334214

★చెదలు, బొద్దింకలు నివారణ. న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227.
NT-334110

PACKERS & MOVERS
★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927.
NT-334207

GOLD FINANCE
★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739.
NT-328144

GOLD RELEASE
★మీ బంగారం ముత్తూట్, మణప్పురం మరియు ఏ ఇతర బ్యాంకుల్లో తాకట్టు ఉన్నా, విడిపించి కొనబడును. 100% గ్యారంటీ. Ph: 9010025779.
NT-327656

INSURANCE ADVISOR
★Health Insurance Advisor: 1) Without Investment, 2) Training and Support, 3) Additional Income, 4) Financial Freedom, 5) Life Time Income, 6) No Target - No Limit, 7) Part or Full Time. Dont' Disturb Current Job / Business / Study. For more details: 9866430054.
NT-334107

OLD AGE HOME
★వృద్ధులు & భార్యాభర్తలు A/c & N/C అటాచ్డ్ బాత్‌రూం, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి, 24/7 మెడికల్ సర్వీస్. Ph: 7981467036, 9391039990, 9515474083.
NT-327838

ఉచిత విద్య మరియు హాస్టల్ వసతి
★గీతిక ఫౌండేషన్ హైద్రాబాద్ (నిరుపేద విద్యార్థులకు, అనాథ పిల్లలకు ఉచిత విద్య మరియు హాస్టల్ వసతి) వెంటనే సంప్రదించగలరు. సెల్: 9959362938.
NT-WGL

TOURS & TRAVELS
★మహదేవ టూర్స్: చార్ ధాం యాత్ర 20 సెప్టెంబర్, అమరనాథ్ యాత్ర 7 జూలై, కాశీ యాత్ర 5 అక్టోబర్ మరియు 6 నవంబర్ @ 9908844377.
NT-339515

PLOT FOR SALE
★TCS ఆదిభట్ల, బొంగులూరు, కొంగర, తుక్కుగూడ ఏరియాలలో ప్లాట్లు, ల్యాండ్స్ కొనబడును, అమ్మబడును. TCS దగ్గరలో రెంటల్ హాస్టల్ బిల్డింగులు అమ్మబడును. డెవలప్‌మెంట్ సైట్లు కావలెను. SLN Realtors & డెవలప్స్, Ph: 7569805677.
NT-327662

★VIJ హైవేకు చౌటుప్పల్ మున్సిపాలిటీలో 50 ఎకరాల HMDA & RERA ప్లాట్లు కలవు & ఇబ్రహీంపట్నం టౌన్‌కి దగ్గరలో BDL కంపెనీ ప్రక్కన 100 ఫీట్స్ రోడ్‌కు ప్లాట్లు కలవు. Ph: 9989032598.
NT-333858

★FOXCONN Estates 25 Acers HMDA Villa Plots with Club House, Nr. Kongara collectorate & Foxconn @ Eliminedu. Loans avail. 9676948961.
NT-333873

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్‌లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్టుతో 40 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027.
NT-327828

రెసిడెన్షియల్ ప్లాట్లు
★నియర్ యాదగిరిగుట్ట తక్కువ ధరలో రెసిడెన్షియల్ ప్లాట్స్ కలవు. క్లియర్ టైటిల్, ఫ్రీ రిజిస్ట్రేషన్, 40x30 రోడ్. సంప్ర: 6309771255.
NT-320394

ప్రభుత్వ ఉద్యోగులకు & NRI లకు శుభవార్త
వాయిదాలలో ప్లాట్ల అమ్మకం
Hyderabad - Vijayawada Highway facing, 6 lines Highway. Choutuppal Municipality, పరిధిలో మరో గచ్చిబౌలి కాబోతుంది (IT SEZ). Villa / Open plot 300 & 200 Sq.Yds, HMDA, RERA approved, Under ground drainage & Electricity, Gated Community, L.B. Nagar నుండి 30 KM. 24 Months EMI సౌకర్యం కలదు, లోన్ సౌకర్యం కూడా కలదు
G.V. Reddy: 9000 444 800

2 & 3 BHK FLATS FOR SALE
at Hayath Nagar - Injapur Road, Venkateshwara Nagar Colony with all Amenities
Ph: 9441 85 6864 9848 98 8033

FLAT FOR SALE

★Elegant & Exclusive 3BHK with Special Living Room. Only One Flat in Each Floor, 2100 Sft. Total Independent Style at